123) రామక్రియ

****************************************************************************************************



****************************************************************************************************

ప॥ ఇందరి బుద్ధులు యీశ్వరేచ్ఛకు సరిరావు। గొందినున్న మానుషము కొలువ దెంతైనా॥

చ॥ తనంత దానూరకున్న దైవమే తోడౌను। కినిసి తా బదరితే కిందుమీదౌను।
తనుదానే చెరె హరి దధివిభాండకునకు। కొనకెక్కబోయి నీవి కొంచపడె దొల్లి॥

చ॥ వొక్కటివాడు దానైతే వున్నచోనే మేలు చేరు। పెక్కుల బుద్ధుల బోతేను పిరివీకౌను।
పక్కన నంబరీషుడు పట్టినవ్రతాన గెల్చె। దిక్కులెల్లా దుర్వాసు తిరిగి బడలెను॥

చ॥ శ్రీవేంకటేశ్వరుచేతి లోవీజగములు। భావించి యాతడు నడపక మానడు।
వావిరి నిదెఱగక వట్టియలమటబడి। జీవులేల బడలేరు చింత లిట్టే పాయరో॥